భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

13, సెప్టెంబర్ 2026, ఆదివారం | భారత్ సమాచార్

పెట్రోల్, డీజిల్ దుర్వినియోగం అవాస్తవం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నర్సాపూర్ మున్సిపల్‌లో పెట్రోల్, డీజిల్‌ను అధికారులు, పాలకవర్గ సభ్యులు తమ సొంత వాహనాలకు వినియోగిస్తున్నారంటూ కొందరు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని మున్సిపల్ చైర్మన్ సాయికుమార్ తెలిపారు. మున్సిపల్‌కు సంబంధించిన పెట్రోల్, డీజిల్‌ను ఎలాంటి దుర్వినియోగం చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం మున్సిపల్ వాహనాలకు మాత్రమే నిబంధనల మేరకు పెట్రోల్, డీజిల్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

మున్సిపల్ పెట్రోల్, డీజిల్ వినియోగంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని చైర్మన్ సాయికుమార్ కోరారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలకు ప్రాధాన్యం ఇవ్వవద్దని సూచించారు.

© 2026 Bharath Samachar